# బుట్టబొమ్మలు



మన తెలుగు వారిలో బుట్టబొమ్మలంటె తెలియనివారు ఎవరూ ఉండరు అని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఈ బుట్టబొమ్మలు బరువు లేకుండా ఉండటానికి పేడతొ చేస్తారు. ఈ బొమ్మలు మూడు అడుగుల పెడల్పుతో, ఎనిమిది అడుగుల ఎత్తులో ఉండి , కళ్ళకింపయిన రంగులతో కనువిందు చేస్తాయి.

పెళ్ళి ఊరేగింపులలోను, దేవుళ్ళ ఉత్సవాలలోను వీటి ప్రదర్శనలు, వీటిగురించి తెలిసిన కళాహృదయులు ఏర్పాటు చేస్తూ ఉంటారు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ బొమ్మలు లోపల అంతా డొల్లగా ఉండి కాళ్ళ భాగంలోను, నోటి దగ్గరా మరియు కళ్ళ దగ్గరా రంధ్రాలు ఉండి, ఆటగాడు లోపల తన తలను దూర్చి నృత్యం చేస్తూ ఉంటే మన ఎదురుగా ఉన్న బొమ్మే నాట్యం చేస్తూ ఉన్నట్టు ఉంటుంది. ఆ అద్భుత అనుభవం చూస్తేనే కాని మనకి అర్థం కాదు. ఆ బొమ్మల్లో ఒక బొమ్మ ఆడ బొమ్మ "సింగి" గాను, ఒక బొమ్మ, మగ బొమ్మ "సింగడు" బొమ్మగాను ఉంటుంది. ఈ కళాప్రదర్శన సింగి సింగడుకి ఒక ప్రణయ కలహాన్ని సృష్టించడంతో మొదలు అయ్యి చివరికి సింగి సింగడు రాజీ పడి దగ్గరికొచ్చి కౌగిలించుకున్నట్టు నటించడంతో ముగుస్తుంది.

ఈ అద్భుత ప్రక్రియ అంతా నోటి మాట లేకుండా, కేవలం నృత్యం, డప్పు సహాసంగీతంతో మాత్రమే ఈ కళారూపాన్ని అభినయించి ప్రేక్షకుల మన్ననలు పొందటం అంటే మాటలు కాదు. ఎంతో అనుభవం ఉన్న మన తెలుగు కళాకారులు, ఈ కళారూపాన్ని బ్రతికించడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారికి మన వంతు సాయం చెయ్యడం తెలుగు కళామతల్లికి మనం చెయ్యగలిగే అతి చిన్న సాయం అవుతుంది అని గుర్తుపెట్టుకున్న రోజు, ఎన్నో వందల సంవత్సరాలుగా మన ప్రత్యేక ఉనికిని కాపాడుతూ వస్తున్న ఈ కళాఖండాలు మరుగున పడకుండా ఉంటాయి.

**Keywords: telugu traditions, arts of Andhra Pradesh, Andhra dESa kaLalu, toorpu gOdAvari jillA kaLalu, buTTa bommalu, Andhra pradEsh samskruti, telugu sampradAyamulu, telugu kaLalu, kaLAkArulu**

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com